bala vikasa

Helping Communities Help Themselves

**వినతిపత్రం**

TSERC, HYDERABAD
INWARD
25 JAN 2018
No. 148 Signature

గౌ॥ ఇస్మాయిల్‌ఖాన్, చైర్‌మెన్ గారికి,
తెలంగాణ రాష్ట్ర పవర్ రెగ్యులేటరి కమిషన్,
హైద్రాబాద్

శ్రీయుత గౌరవ నీయులైన చైర్‌మెన్ గారికి నమస్కరించి వ్రాయునది.

**అయ్యా**

**విషయం: బాల వికాస నీటిశుద్ధీకరణ పథకం ద్వారా గ్రామాలలో నిర్వహించబడుతున్న వాటర్ ప్లాంట్లకు కరెంటు చార్జీల మినహాయింపుకై మనవి.**

ఫ్లోరైడ్ పీడిత గ్రామాల ప్రజల ఆరోగ్యరక్షణే లక్ష్యంగా, బాల వికాస సాంఘిక సేవా సంస్థ ప్రజలే యజమానులుగా, పాలకులుగా, లబ్ధిదారులుగా వ్యవహరించే విధానంతో ప్రజా నీటిశుద్ధీకరణ పథకాన్ని రూపొందించింది. 2004వ సం॥రంలో బాల వికాస ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ పథకం ద్వారా ఇప్పటికే 800 గ్రామాలలో ప్లాంట్లు ఏర్పాటై, సుమారుగా 18 లక్షల మందికి ఆరోగ్య భద్రతను కల్పించబడుచున్నది. కేవలం 2 లేదా 3 రూపాయలకే 20లీటర్ల శుద్ధిత నీటిని అందుబాటులో వుంచడం వల్ల కుల, మత, రాజకీయ బేధాలు మరియు బీదా, గొప్ప తేడా లేకుండ గ్రామస్థులందరూ ఈ పథకం ద్వారా లబ్ధి పొందుచున్నారు.

ఆర్.వో. (రివర్స్ ఆస్మోసిస్) టెక్నాలజి యంత్రాల ఖర్చులో 20శాతం గ్రామస్థులంతా కలసి సభ్యత్వ రూపేన చెల్లించడమేగాకుండా, అవసరమైన నీరు, గదిని గ్రామపంచాయతి సమకూర్చినప్పుడు, బాల వికాస సంస్థ ద్వారా 80% గ్రాంటుగా ఆర్థిక సహాయం అందించబడుతుంది. ఇట్టి పథకానికి సభ్యత్వం చెల్లించిన గ్రామస్థులంతా కుల, మత, రాజకీయాలకు అతీతంగా కమిటీని ఏర్పాటు చేసుకొని ఎటువంటి లాభాపేక్ష లేకుండ, స్వచ్ఛందంగా నిర్వహించుకుంటున్నారు.

బాల వికాస నీటిశుద్ధీకరణ పథకాల యొక్క ఫలితాల ఆధారంగా రాష్ట్రవ్యాప్తంగా పలు స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ డిపార్టుమెంట్స్, ధాతల సహకారంతో ఇట్టి పథకాలు పలు గ్రామాలలో నెలకొల్పబడుతున్నాయి.

ప్రస్తుతం స్వచ్ఛంధ సంస్థల ద్వారా ఏర్పాటుచేయబడుతున్న నీటిశుద్ధీరణ పథకాలకు, ఎలక్ట్రిసిటి డిపార్టుమెంటు వారు ప్రస్తుతం కేటాయిస్తున్న కేటగిరి వల్ల యూనిట్ చార్జీలు విపరీతంగా వుంటూ, పథకనిర్వహణా ఖర్చులు పెరుగుతున్నాయి, తద్వారా గ్రామస్థులందరికీ అతి తక్కువ ధరలో స్వచ్ఛమైననీటిని అందించాలనే పథక ఉద్దేశ్యం నెరవేరటంలేదు.

వివిధ గ్రామాలకు చెందిన కమిటిసభ్యులందరూ కలసి తమకు వినతిపత్రం సమర్పించాలని తీర్మాణించుకొని, ఆ భాధ్యతను బాల వికాస సంస్థకు మరియు శుద్ధీకరణ పథకాల సమాఖ్యకు అప్పగించడం జరిగినది. బాల వికాస వాటర్‌ప్లాంట్ల సమర్థ నిర్వహణ కొరకు కరెంటు చార్జీలలో మినహాయింపును ఇప్పించవల్సిందిగా తమకు మనవి చేయాలని బాల వికాస సంస్థ మరియు సమాఖ్య సభ్యులందరూ కలసి తీర్మాణించుకున్నాము. తమరు మాయందు దయవుంచి మా ప్లాంట్లన్నిటికీ కరెంటు చార్జీలలో మినహాయింపు లేదా సబ్సిడి క్యాటగిరిలో కరెంటు కనెక్షన్ ఇప్పించగలరని మనవి చేస్తున్నాము.

తమరు చేసే ఈ సహాయానికి లక్షలాది గ్రామాల ప్రజలు మీకు సర్వదా కృతజ్ఞులై వుంటారు.

**కృతజ్ఞతలతో ......**

Shourey Reddy. S

**సింగారెడ్డి శౌరిరెడ్డి,**
ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్


Community Driven Development Program (CDDP)
H.No. 1-1-867, Siddarthanagar, NIT Post, Warangal-506 004, Telangana, India
91 870 2459287 91-98491 65890 | Email: balavikasa@balavikasa.org
Website: www.balavikasa.org facebook.com/balavikasa.org @balavikasa_ngo

## తెలంగాణ జిల్లాలలోని బాల వికాస వాటర్‌ప్లాంట్లు (2017 డిశంబర్ వరకు)

| | జిల్లాలు | గ్రామాల సంఖ్య | లబ్ధిపొందు కుటుంబాలు | మిషిన్ సామర్థ్యం | | | |
|---|---|---|---|---|---|---|---|
| | | | | 250 లీ/గం. | 500 లీ/గం. | 1000 లీ/గం. | 2000 లీ/గం. |
| 1 | అదిలాబాద్ | 6 | 1,873 | 1 | 4 | 1 | 0 |
| 2 | హైదరాబాద్ | 2 | 1500 | 0 | 0 | 1 | 1 |
| 3 | జనగామ | 42 | 16,330 | 7 | 23 | 12 | 0 |
| 4 | జయశంకర్ | 31 | 11,938 | 0 | 23 | 7 | 1 |
| 5 | కామారెడ్డి | 75 | 29,105 | 3 | 41 | 30 | 1 |
| 6 | కరీంనగర్ | 68 | 32,872 | 3 | 31 | 31 | 3 |
| 7 | ఖమ్మం | 4 | 1,084 | 1 | 3 | 0 | 0 |
| 8 | కొత్తగుడెం | 1 | 500 | 0 | 0 | 1 | 0 |
| 9 | మహబూబాద్ | 22 | 8,986 | 0 | 16 | 5 | 1 |
| 10 | మహబూబ్‌నగర్ | 10 | 3,455 | 1 | 6 | 3 | 0 |
| 11 | మంచిర్యాల | 5 | 1,618 | 0 | 5 | 0 | 0 |
| 12 | మెదక్ | 15 | 5,641 | 0 | 12 | 3 | 0 |
| 13 | మేడ్చల్ | 3 | 1,550 | 0 | 1 | 2 | 0 |
| 14 | నాగర్‌కర్నూల్ | 5 | 2,448 | 1 | 2 | 1 | 1 |
| 15 | నల్గొండ | 22 | 8,938 | 0 | 12 | 10 | 0 |
| 16 | నిజామాబాద్ | 52 | 21,566 | 1 | 30 | 18 | 3 |
| 17 | పెద్దపల్లి | 4 | 1,320 | 1 | 2 | 1 | 0 |
| 18 | రాజన్న సిరిసిల్ల | 6 | 2,293 | 0 | 3 | 3 | 0 |
| 19 | రంగారెడ్డి | 20 | 6,393 | 3 | 9 | 8 | 0 |
| 20 | సిద్దిపేట | 131 | 77,204 | 5 | 68 | 47 | 11 |
| 21 | సూర్యాపేట | 16 | 8,222 | 0 | 10 | 2 | 4 |
| 22 | వికారాబాద్ | 2 | 300 | 1 | 1 | 0 | 0 |
| 23 | వనపర్తి | 6 | 1,869 | 0 | 5 | 1 | 0 |
| 24 | వరంగల్ (రూ) | 60 | 25,593 | 5 | 33 | 22 | 0 |
| 25 | వరంగల్ (అ) | 75 | 38,843 | 10 | 28 | 32 | 5 |
| 26 | యాదాద్రి | 20 | 6,066 | 7 | 9 | 4 | 0 |
| | **మొత్తం** | **703** | **3,17,507** | **50** | **377** | **245** | **31** |

## జిల్లాలవారీగా బాల వికాస మొత్తం వాటర్‌ప్లాంట్లు (2017 డిశంబర్ వరకు)

| | | | | మిషిన్ సామర్థ్యం | | | |
|---|---|---|---|---|---|---|---|
| | జిల్లాలు | గ్రామాల సంఖ్య | లబ్దిపొందు కుటుంబాలు | 250 లీ/గం. | 500 లీ/గం. | 1000 లీ/గం. | 2000 లీ/గం. |
| 1 | అదిలాబాద్ | 6 | 1,873 | 1 | 4 | 1 | 0 |
| 2 | అనంతపురం | 3 | 1,300 | 0 | 1 | 2 | 0 |
| 3 | చిక్బల్లాపూర్ (క) | 1 | 287 | 0 | 1 | 0 | 0 |
| 4 | చిత్తూరు | 8 | 1,795 | 1 | 7 | 0 | 0 |
| 5 | దుర్గ్ (చత్తిస్‌గడ్) | 1 | 300 | 0 | 1 | 0 | 0 |
| 6 | గోదావరి (తూ) | 1 | 650 | 0 | 0 | 1 | 0 |
| 7 | గుంటూర్ | 28 | 15,882 | 0 | 7 | 19 | 2 |
| 8 | హైదరాబాద్ | 2 | 1500 | 0 | 0 | 1 | 1 |
| 9 | జనగామ | 42 | 16,330 | 7 | 23 | 12 | 0 |
| 10 | జయశంకర్ | 31 | 11,938 | 0 | 23 | 7 | 1 |
| 11 | కడప | 1 | 220 | 0 | 1 | 0 | 0 |
| 12 | కామారెడ్డి | 75 | 29,105 | 3 | 41 | 30 | 1 |
| 13 | కరీంనగర్ | 68 | 32,872 | 3 | 31 | 31 | 3 |
| 14 | ఖమ్మం | 4 | 1,084 | 1 | 3 | 0 | 0 |
| 15 | కొత్తగుడెం | 1 | 500 | 0 | 0 | 1 | 0 |
| 16 | కృష్ణ | 2 | 1000 | 0 | 0 | 2 | 0 |
| 17 | కర్నూల్ | 23 | 12,076 | 0 | 2 | 21 | 0 |
| 18 | మహబూబాద్ | 22 | 8,986 | 0 | 16 | 5 | 1 |
| 19 | మహబూబ్‌నగర్ | 10 | 3,455 | 1 | 6 | 3 | 0 |
| 20 | మంచిర్యాల | 5 | 1,618 | 0 | 5 | 0 | 0 |
| 21 | మెదక్ | 15 | 5,641 | 0 | 12 | 3 | 0 |
| 22 | మేడ్చల్ | 3 | 1,550 | 0 | 1 | 2 | 0 |
| 23 | నాగర్‌కర్నూల్ | 5 | 2,448 | 1 | 2 | 1 | 1 |
| 24 | నల్గొండ | 22 | 8,938 | 0 | 12 | 10 | 0 |
| 25 | నాన్దేడ్ (మ.రా) | 48 | 17,818 | 0 | 34 | 13 | 1 |
| 26 | నిజామాబాద్ | 52 | 21,566 | 1 | 30 | 18 | 3 |
| 27 | పెద్దపల్లి | 4 | 1,320 | 1 | 2 | 1 | 0 |
| 28 | ప్రకాశం | 8 | 3,004 | 1 | 3 | 4 | 0 |
| 29 | రాజన్న సిరిసిల్ల | 6 | 2,293 | 0 | 3 | 3 | 0 |
| 30 | రంగారెడ్డి | 20 | 6,393 | 3 | 9 | 8 | 0 |
| 31 | సిద్దిపేట | 131 | 77,204 | 5 | 68 | 47 | 11 |
| 32 | సూర్యాపేట | 16 | 8,222 | 0 | 10 | 2 | 4 |
| 33 | వికారాబాద్ | 2 | 300 | 1 | 1 | 0 | 0 |
| 34 | వనపర్తి | 6 | 1,869 | 0 | 5 | 1 | 0 |
| 35 | వరంగల్ (రూ) | 60 | 25,593 | 5 | 33 | 22 | 0 |
| 36 | వరంగల్ (అ) | 75 | 38,843 | 10 | 28 | 32 | 5 |
| 37 | యాదాద్రి | 20 | 6,066 | 7 | 9 | 4 | 0 |
| | **మొత్తం** | **827** | **3,71,839** | **52** | **434** | **307** | **34** |